

7న మోడల్ కెరీర్ సెంటర్ వద్ద జాబ్ మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో ఈ నెల 7న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.హరీష్‌చంద్ర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ రవళి స్పిన్నర్స్ కంపెనీలో పలు టెక్నికల్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. బి.టెక్, పాలిటెక్నిక్, ఐటిఐ పూర్తి చేసిన వారు అర్హులని ఆయన వివరించారు. ఆసక్తి , తగిన అర్హతలు గల అభ్యర్థులు తొలుత https://tinyurl.com/jf1mayలో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9533221189 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పుల కష్టం

- ఊరట ఇవ్వని కేంద్ర, రాష్ట్ర పథకాలు
- పట్టణ ప్రాంతాలలో 'ప్రైవేటు' వైపు చూపు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రభుత్వం వైద్య సేవలపై గర్భిణులకు భరోసా లభించడం లేదు. పలు పథకాల పేరుతో ప్రోత్సాహకాలు అందిస్తున్నా ప్రసవాల శాతం 50 శాతానికి మించడం లేదు. జిల్లాలో పిహెచ్‌సిలు 36, సిహెచ్‌సిలు 6, ఏరియా ఆస్పత్రులు 15, రాజమహేంద్రవరంలో ఒక జనరల్ ఆస్పత్రి ఉన్నాయి. ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాల క్రింద మరో 300 ఆస్పత్రులు ఉన్నాయి. అధికారుల గణాంకాల ప్రకారం ప్రతి నెలా జిల్లాలో సుమారు 2,100 ప్రసవాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ సంఖ్యలో 50 శాతానికి కూడా ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య మించడం లేదు. ప్రజల్లో సర్కారు దవాఖానాలపై ఉన్న అపనమ్మకమే ఈ దుస్థితికి కారణమని తెలుస్తోంది. గ్రామీణ స్థాయిలో ఉండే చాలామందిలో ఈ ప్రభుత్వ వైద్యం విధానంపై చికిత్స సరిగ్గా ఉండదని కొందరు, వైద్య సౌకర్యాలు సరిగ్గా ఉండవని మరికొందరు, సిబ్బంది నిర్లక్ష్యం వంటి కారణాలతో మరికొందరు వెనకడుగు వేస్తున్నారు. కాన్పు కోసం ఆసుపత్రులకు పంపుతున్న సమయంలో నొప్పులు రావడం లేదంటూ వైద్యులు వారిని వెనక్కి తిప్పి పంపడం కూడా మరో కారణమని బాధితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్యంపై భరోసా నింపాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది.



ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లక తప్పలేదు

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిలో తొలుత ఫలానా తేదీ డెలివరీ అని డేట్ ఇచ్చారు. కానీ తీరా వారిచ్చిన డెలివరీ సమయానికి వెళితే.. నొప్పులు రావడం లేదు కదా.. కొన్ని రోజులు ఆగాలని చెప్పారు. ఇంటికి వెళ్లి రెండు రోజులు ఆగాక నొప్పులు వచ్చినప్పుడు రమ్మన్నారు. ప్రసవం కోసమని బయలుదేరి వచ్చాక తర్వాత రమ్మని చెప్పడంతో ప్రైవేటుకు వెళ్లాల్సి వచ్చింది.

- జి.రమాదేవి గర్భిణి, రాజమహేంద్రవరం.

ప్రోత్సాహకాలు ఉన్నా.. ఫలితం సున్నా..

ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితంగా ప్రసవాలు చేయడంతో పాటు మూడో నెల నుంచి పౌష్టికాహారం, డెలివరి అనంతరం బేబీకిట్ల కింద కొంత నగదుతో పాటు బిడ్డలకు సంబంధించిన పలు రకాల సంరక్షణ వస్తువులను అందజేస్తుంటూ ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ప్రసవం అనంతరం తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తోంది. గర్భం దాల్చినప్పటినుంచి వారికి పౌష్టికాహారం అందిస్తూ, అవసరం మేరకు వైద్యసేవలు, రక్త, తదితర పరీక్షలను నిర్వహిస్తున్నారు. ప్రతి నెలా 9వ తేదీ స్కానింగ్, కామెర్లు, హెచ్‌ఐవి తదితరల పరీక్షలన్నీ నిర్వహిస్తున్నామని వైద్య శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. పిహెచ్‌సిలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అంటే బెదురు మాత్రం తగ్గడం లేదు. సిహెచ్‌సిలలో పూర్తి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. ఆసుపత్రుల్లో ప్రసవానికి వచ్చిన వారికి డెలివరి చేసేందుకుగాను సీనియర్ వైద్యులు సమయానికి అందుబాటులో ఉండటంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తీరా వారు వచ్చే సమయానికి ప్రసవానికి వచ్చిన గర్భిణికి నొప్పులు తీవ్రం కావడం, క్రిందిస్థాయి సిబ్బంది అవగాహన లేమితో వైద్య సేవలందించడం వంటి కారణాలతో ఆందోళనకర పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ఉన్నతాధికారులు శ్రద్ధ తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ప్రభుత్వాసుపత్రులకు రాకపోవడానికి కారణాలేంటి.. ఎందుకు భయపడుతున్నారు.. వచ్చిన వారిని సాధారణ ప్రసవాలకు ఎలా సిద్ధం చేయాలి.. అనే అంశాలపై కసరత్తు చేయాల్సిన అవసరం ఉంది.

ప్రైవేట్ ఆస్పత్రులు దోపిడీ

ప్రజల భయాందోళనలను ఆసరాగా మార్చుకుని ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులు దోపిడీకి తెరలేపుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పులకు మొగ్గు చూపుతున్న వారిలో అత్యధికంగా సామాన్య మధ్య తరగతి ప్రజలే ఉంటున్నారు. రాజమహేంద్రవరం, నిడదవోలు పట్టణాల్లో సౌకర్యాల పేరుతో కాన్పుకు రూ.80,000 నుంచి రూ.1,00,000 వసూలు చేస్తున్నారు. అత్యాధునికమైన వైద్యం అందిస్తారనే ఆశతో అనేక మంది ఆశ్రయిస్తున్నారు. సాధారణ కాన్పుకు అవకాశం ఉన్నప్పటికీ సిజేరియన్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాస్పత్రిలో డెలివరి చేయిస్తున్నారని తమకు చిన్నతనంగా ఉంటుందన్న అభిప్రాయంతో కొందరు, ప్రభుత్వాసుపత్రిలో డెలివరీకి తీసుకెళ్తే అక్కడ ఏదైనా జరిగితే బాధ పడలేమన్న భయంతో మరికొందరు కాన్పుకు నగదు వెచ్చించేందుకు వెనకాడటం లేదు. ఇంకొందరయితే వారు చెప్పిన సమయానికే డెలివరీ చేయాల్సి రావడంతో ప్రైవేటును ఆశ్రయిస్తున్నారు. దాన్నే అదునుగా చేసుకుంటున్న పలు ప్రైవేటు ఆసుపత్రుల వారు అందినకాడికి దండుకుని కోతలు కోసి కాన్పులు చేస్తున్నారు.



ఐక్య వేదిక సమావేశంలో మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

కాంట్రాక్టు డ్రైవర్స్‌ను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ఓఎన్‌జిసిలో అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు డ్రైవర్స్‌ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయకపోతే ఓఎన్‌జిసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని, మహారత్న కంపెనీలో కనీస వేతనాలు కూడా అమలు చేయరా అని ఆయన ప్రశ్నించారు. శనివారం మున్సిపల్ స్టేడియం వద్ద సిపిఐ కార్యాలయంలో కేంద్ర కార్మిక సంఘల ఐక్య వేదిక సమావేశంలో టి.అరుణ్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఓఎన్‌జిసిలో రెండున్నరేళ్లుగా యథేచ్ఛగా అగ్రిమెంట్ ఉల్లంఘనకు కాంట్రాక్టర్స్ పాల్పడ్డారని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, ఓఎన్‌జిసి ఇచ్చే ఫెయిర్ వేజ్ అమలు చేయడం లేదన్నారు. దీనిని గుర్తించిన యాజమాన్యం కాంట్రాక్టర్స్‌పై చర్యలు తీసుకోకుండా లేబర్ అధికారులకు సమస్య చెప్పుకున్న డ్రైవర్స్‌ను అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని తెలిపారు. ఓఎన్‌జిసి లాజిస్టిక్ అధికారులు సైతం గుర్తించినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం శోచనీయం అన్నారు. తొలగించిన వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కార్మిక శాఖ లిఖితపూర్వకంగా ఇచ్చిన ఆదేశాలను బుట్ట దాఖలు చేశారన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమ రాజు, నాయకులు ఎస్ఎస్.మూర్తి, ఎఐటియుసి నాయకులు వి.కొండలరావు, అప్పారావు పాల్గొన్నారు.

ఇసుక అధికంగా లోడ్ చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రీచ్‌ల వద్ద ఇసుకను అధికంగా లోడ్ చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఇసుక అంశంపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తాళ్లపూడి, ప్రక్కిలంక, వేగేశ్వరపురం రీచ్‌ల వద్ద ఇసుకను అధికంగా లోడ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిఘా వ్యవస్థను పెంచాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించని పూడికతీత రీచ్‌ల ఏజెన్సీల లైసెన్సును రద్దు చేయాలన్నారు. జిల్లా అంతటా బృందాలను పంపించాలని, ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాహనాల లోడింగ్, రహదారిపై పడిన ఇసుక తొలగింపు ఏజెన్సీలదే బాధ్యత అని చెప్పారు. ఈ అంశాల పర్యవేక్షణ బాధ్యతను ఆయా మండల స్థాయి అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని ఏజెన్సీల ఆథరైజేషన్‌ను ఎటువంటి నోటీసు లేకుండా రద్దు చేస్తామని చెప్పారు. ప్రతి ఏజెన్సీ జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను పాటించాలన్నారు. జిల్లాలో జూన్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు ఇసుక తవ్వకాలపై నిషేధం ఉందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి ఎం.ఫణి భూషణ్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

మెగా పిటిఎంలో విట్‌నెస్ అధికారి వద్దు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాఠశాలల్లో జరిగే మెగా పిటిఎంలో విట్నెస్ అధికారి వద్దని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విట్నెస్ అధికారులను నియమించాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి విద్యాభివృద్ధి మీద పాఠశాలలో మౌలిక సదుపాయాల మీద మాట్లాడుకోవడానికి 17 రకాల కమిటీలు, ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్, విట్నస్ అధికారులు ఇంత తతంగం అవసరమా అని వారు ప్రశ్నించారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేస్తామని చెప్పి, మొన్నటివరకు యోగా కార్యక్రమాలు, ఇప్పుడు మరలా పిటిఎం అంటూ బోధనా సమయాన్ని వృథా చేయడం సమంజసం కాదన్నారు. పాఠశాల సమయంలో ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే వినియోగించేలా చూడాలని, మెగా పిటిఎంలో విట్నెస్ అధికారి నియామక ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని కోరారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు లాప్‌టాప్‌ల అందజేత

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం


జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత జిల్లాలోని వివిధ కోర్టుల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు శనివారం లాప్‌టాప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ జివి.రత్నం బాబు, సీనియర్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాధాకృష్ణంరాజు, రాగం కామేశ్వరరావు, కె.జయశ్రీ, వి.మోహన్‌రావు, సిహెచ్. రాజశేఖర్, ఓలేటి మహాలక్ష్మి, ఎం.శ్రీవిద్య, కె.కనక లింగేశ్వరరావు, నామా సత్యనారాయణ, డి.రవీంద్ర, శ్రీరాములు పాల్గొన్నారు.

హౌసింగ్ లే ఔవుట్స్‌లో మౌలిక సదుపాయాలు

ప్రజాశక్తి- కొవ్వూరు

హౌసింగ్ లే ఔట్స్‌లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు. దీనిలో భాగంగా శనివారం మండల పరిధిలోని లేఔట్‌ను అధికారులతో కలిసి జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాల పనులను పూర్తి చేయించేందుకు లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి అవగాహన పెంచాల్సి ఉందన్నారు. ఆయన వెంట హౌసింగ్ డిఇ శేఖర్ బాబు, తహశీల్దారు దుర్గా ప్రసాద్, ఎఇ చక్రవర్తి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సహకార వ్యవస్థ గ్రామీణాభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తోందని జిల్లా సహకార అధికారి ఎం.వెంకటరమణ అన్నారు. 103వ అంతర్జాతీయ సహకార దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్యాపురం అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ వద్ద సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభలో వెంకటరమణ మాట్లాడారు. సహకార ఉద్యమం లాభం కోసం కాదని, సమాజ సంక్షేమం కోసమని ఆయన పేర్కొనారు. శనివారం జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ కళాశాల నుంచి ఆర్యాపురం అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ, 'ఒక్కడంటే బలహీనుడు... అందర మంటే శక్తివంతులు' అనే సత్యాన్ని ప్రతిఫలిస్తుందని అన్నారు. జిల్లా సహకార అధికారి ఎమ్.వెంకటరమణ ప్రసంగించారు. సహకార ఉద్యమం 19వ శతాబ్దంలో మొదలయ్యిందని, బ్యాంకులు అందుబాటులో లేనప్పుడు, ప్రజలే తమ అవసరాలను తీర్చుకునేందుకు కలిసి వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా సహకార ఉద్యమం మొదలైందని తెలిపారు. మహిళా సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాల ద్వారా లక్షలాది మంది మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించారని అన్నారు. సహకార సంఘాలు మన దేశాభివృద్ధిలో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని, గ్రామీణ భారతాన్ని ఆత్మ నిర్భరంగా మార్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తున్నాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి రంగాల్లో సహకార సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని వెంకట రమణ చెప్పారు.



మానవహారం చేపట్టిన సహకార సంఘం ఉద్యోగులు

అర్బన్ బ్యాంకు చైర్మన్ కోళ్ల అచ్యుత రామారావు మాట్లాడారు. ఒకరికి ఒకరు తోడుగా ఉండాలి-కలిసి ప్రయోజనం పొందాలి' అన్నది సహకార రంగం మూల సూత్రమని తెలిపారు. జిల్లా కో ఆపరేటివ్ ఆడిట్ అధికారి ఎమ్.జగన్నాథరెడ్డి, సహకార అధికారి ఎం.కనకదుర్గారెడ్డి, అర్బన్ బ్యాంకు సిఇఒ జి.సుధాకరరావు, జాంపేట సిఇఒ ఎం.విజయ్ ప్రతాప్ తెలిపారు.

ప్రసన్న మృతి బాధాకరం

ప్రజాశక్తి-చాగల్లు

హైదరాబాద్‌లోని సిగాచి ఫ్యాక్టరీ ప్రమాదంలో చాగల్లు యువతి పోలిశెట్టి జయ ప్రసన్న మృతి చెందటం చాలా బాధాకరమని ఎస్‌సి కమిషన్ చైర్మన్ కెఎస్.జవహర్ అన్నారు. శనివారం జయప్రసన్న కుటుంబాన్ని శనివారం చాగల్లులో ఆయన పరామర్శించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సహకారం అందించడానికి కృషి చేస్తామన్నారు.

వైసిపి ఇన్‌ఛార్జిల నియామకం

ప్రజాశక్తి - నిడదవోలు

వైసిపి నిడదవోలు నియోజకవర్గ కమిటీలను పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. ఐటి అధ్యక్షునిగా అబ్దుల్ రెహమాన్ ఖాన్, విద్యార్థి విభాగం అధ్యక్షునిగా రొట్టె నవీన్ కుమార్‌ను నియమించారు. పార్టీ నిడదవోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ నాయుడుకి, వైసిపి నాయకులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.


కలెక్టర్‌కు చెక్ అందిస్తున్న ఎండి, ఎంఎల్‌ఎ మద్దిపాటి

పిహెచ్‌సి నిర్మాణానికి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి -దేవరపల్లి

శిథిలావస్థకు చేరుకున్న పిహెచ్‌సిని పునర్మించేందుకు పరమేశుబయోటెక్ లిమిటెడ్ సిఎస్ఆర్ ఫండ్స్‌లో రూ.కోటి విరాళం అందజేశారు. పిహెచ్‌సి పక్కనే ఉన్న స్థలంలో కొత్త హాస్పిటల్ నిర్మించేందుకు ముందుకొచ్చారు. ఇందుకోసం ఈ విరాళంగా అందించారు. పరమేశు బయోటెక్ లిమిటెడ్ ఎండీ ఆనంద్ స్వరూప్ అద్వానీ, గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు కలిసి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి వివరించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి- యంత్రాంగం

రాజమహేంద్రవరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 6, 31వ డివిజన్లలో 4వ రోజు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, నాయకులు కుడుపూడి సత్తిబాబు, యర్రా వేణు గోపాలరాయుడు, కాశి నవీన్ కుమార్, దొండపాటి సత్యంబాబు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, మజ్జి మణికంఠ, చింతా జోగినాయుడు, మాలే విజయలక్ష్మి అధ్వర్యాన ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు.

చాగల్లు మార్కొండపాడులో సుపరి పాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


రాజమహేంద్రవరంలో పర్యటిస్తున్న ఎంఎలఎ వాసు

ఉండ్రాజవరం పాలంగిలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, ఈడుపుగంటి ఉదయ్ కుమార్

పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

బాలసదనంలో మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా శనివారం డిఇఐసి సిబ్బంది బాలసదనంలో పిల్లలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్‌బిఎస్‌కె డాక్టర్ హరిచంద్ర తెలిపారు. శనివారం బాలసదనంలోని 19 మంది బాలబాలికలకు స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి, సమస్యలు ఉన్నట్టు గుర్తించిన పిల్లలను తదుపరి చికిత్స కోసం రాజమహేంద్రవరం రిఫర్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసదనం సూపరిండెంట్ రోజా రాణి, పిల్లల వైద్యనిపుల డాక్టర్ ఇంద్రజ, దంత వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

అగ్నిమాపక సిబ్బందికి పరికరాల అందజేత

ప్రజాశక్తి- కొవ్వూరు

పట్టణంలో అగ్నిమాపక సిబ్బందికి అవసరమైన వివిధ రకాల పరికరాలు, విధి నిర్వహణలో వినియోగించే దుస్తులు అవంతి ఫౌండేషన్ తరపున శనివారం అందజేశారు. రూ.1.20 లక్షల విలువైన పరికరాలను అవంతి ఫీడ్స్ డైరెక్టర్ అల్లూరి వెంకట సంజీవ్ అందజేశారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వేణు గోపాలరావు ముఖ్యమైన పరికరాలను ఇచ్చినందుకు అవంతి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఢిల్లీ ఎయిమ్స్‌లో జాన్వికి సీటు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లుకు చెందిన గారపాటి జాన్వి పద్మజ ఎఐఐఎంఎస్ (ఎయిమ్స్,) ఢిల్లీలో సీటు సాధించింది. ఎయిమ్స్ పీజీ ప్రవేశ పరీక్షలో ఆలిండియా స్థాయిలో 163 ర్యాంకు సాధించి ఎయిమ్స్‌లో ప్రవేశం పొందింది. వైజాగ్ ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చేసిన ఆమె ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించి ఎయిమ్స్‌లో సీటు పొందింది. తల్లిదండ్రులు గారపాటి శ్రీనివాసరావు నాగలక్ష్మి దంపతుల ప్రోత్సాహంతో ఆమె జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించి ఢిల్లీ ఎయిమ్స్ సీటు సాధించడంతో ఆమెను పలువురు అభినందించారు.

చెత్త సేకరణ సక్రమంగా జరగాలి

ప్రజాశక్తి-కడియం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శాంతకుమారి సూచించారు. ఆమె శనివారం మాధవరాయుడుపాలెం, వేమగిరి, కడియపుసావరంలో పర్యటించారు. పలువురి ఇళ్లకు వెళ్లి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. తడి పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందేకు ఇంటి యజమానులు సహకరించాలని కోరారు. పారిశుధ్య కార్మికులు ఈ చెత్త సేకరణ ఏవిధంగా చేపడుతున్నారు అనే దానిపై ఆమె ఆరా తీశారు. ఎక్కడ సక్రమంగా చెత్త సేకరణ జరగకపోయినా సంబంధిత ఉద్యోగులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని డిపిఒ శాంతకుమారి హెచ్చరించారు.

6న జునోసిస్‌డే సందర్భంగా ర్యాబిస్ టీకాలు

ప్రజాశక్తి-చాగల్లు

ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా ఆదివారం లయన్స్ క్లబ్ సౌజన్యంతో పిహెచ్‌సి ఆధ్వర్యంలో కుక్కల యజమానులకు, కుక్క కాటుకు గురైన వారికి రాబీస్ వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేస్తామని డాక్టర్ యు.ముకేశ్ తెలిపారు. పశు వైద్యుల ఆధ్వర్యంలో 3 నెలల వయసు దాటిన కుక్కలకు ఉచితంగా రాబీస్ వ్యాధి టీకాలు వేస్తామని తెలిపారు. పెంపుడు జంతువుల ద్వారా మనుషులకు వచ్చే వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.

ఉండ్రాజవరం ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం ఎస్ఐగా డి.రవికుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన అంబేద్కర్ కోనసీమ జిల్లా అంగరలో విధులు నిర్వర్తించి, బదిలీపై ఉండ్రాజవరం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

బాలిక కుటుంబానికి రూ.3 లక్షల సాయం

ప్రజాశక్తి- కొవ్వూరు

ధర్మవరంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన జొన్నకూటి సౌమ్య కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం అందజేశారు. బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా అందే నష్టపరిహారం త్వరితగతిన అందే విధంగా చర్యలు తీసుకుంటామని, బాలిక కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపిపి కాకర్ల నారాయణ, ఎడిఇ కృష్ణనాయక్, గారపాటి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

పాలనా అంశాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం 10వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి యంత్రాంగం పూర్తి స్థాయిలో సమాయత్తం అవ్వాల కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్, పి4 సర్వే, అన్నదాత సుఖీభవ పథకాలపై అధికారులతో అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు తొలుత జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళికలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, రెసిడెన్షియల్ యాజమాన్యాలలోని పాఠశాలల్లో కూడా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా 2.2 కోట్ల మంది ఇందులో భాగస్వాములు అవుతారని చెప్పారు. పాఠశాలలతో పాటు అన్ని యాజమాన్యాల కింద ఉన్న ఇంటర కళాశాలలో కూడా ఈ సమావేశాలు ఉంటాయని తెలిపారు. పి4 కార్యక్రమ సక్రమ అమలు కోసం గ్రామస్థాయిలో ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సర్పంచ్, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, విఆర్ఒ, పంచాయతీ కార్యదర్శి సభ్యులుగా ఉంటారని చెప్పారు. ఇప్పటికే బంగారు కుటుంబాల గుర్తింపు పూర్తయిందని, ఆగస్టు 15వ తేదీ లోపు దత్తత ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఉద్యోగం, విద్య, నైపుణ్యం... వంటి ప్రాతిపదికలపై బంగారు కుటుంబాలను విభజించి, వారి అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. గుర్తించిన బంగారు కుటుంబాల్లో అత్యంత అర్హులను మొదటి ప్రాధాన్యంగా ఎంచుకొని, వారికోసం మార్గదర్శులను ఎంపిక చేయాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు, ఎన్నారైలు, పరిశ్రమ వర్గాలను మార్గదర్శులుగా ఎంపిక చేయాలన్నారు.

సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు బేవరేజెస్ హమాలీల గోడౌన్ వద్ద ఈ నెల 9న చేపట్టిన సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం చింతలపూడి నాగేశ్వరరావు అధ్యక్షతన గేటు మీటింగ్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్‌బాబు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల మందికి పైగా పని చేస్తున్న హమాలీల్లో 95 శాత మందికి చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు కావడం లేదని, పని భద్రత లేదని ప్రమాదం జరిగితే పట్టించుకునే దిక్కే లేదని చెప్పారు. కార్మికుల శ్రమ ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్థానిక సంస్థల యజమానులకు రూ.కోట్ల ఆదాయం సమకూరుతున్నా కార్మికుల సంక్షేమానికి ఒక నయా పైసా కేటాయించడం లేదన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని వెంగయమ్మపురం గ్రామ శివారున నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై శనివారం పోలీసులు దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. వారి నుంచి రూ.5050 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే గతంలో సర్కిల్ పరిధిలో వివిధ చోట్ల పేకాట ఆడుతున్న 24 మందిని అదుపులోకి తీసుకున్న వారిని శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా ఒక్కొక్కరికి రూ.300 చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. 7 కేసుల్లో స్వాధీనం చేసుకున్న రూ.37100 నగదును కోర్టుకు అందజేయడం జరిగిందన్నారు.

పేకాడుతున్న వ్యక్తుల అరెస్టు

ప్రజాశక్తి - పెరవలి

మండలం ఖండవల్లి గ్రామపరిధిలో పేకాడుతున్న ఐదుగురిని అదుపులోనికి తీసుకున్నట్టు ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.6,020 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

హత్య కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పి.వేమవరం గ్రామానికి చెందిన నొక్కు కిరణ్‌కార్తీక్ (19) హత్య కేసులో అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను సిఐ ఎ.కృష్ణభగవాన్ వెల్లడించారు. గత నెల 26వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు కాగా దర్యాప్తు అనంతరం అది హత్య కేసుగా మారిందన్నారు. అదే గ్రామానికి చెందిన నలకతట్టి కృష్ణప్రసాద్, అతని మిత్రుడు దుల్లపల్లి వినోద్ కలిసి గత నెల 24వ తేదీ రాత్రి పది గంటల సమయంలో కిరణ్‌కార్తీక్‌ను పీక నులిమి, తలను నేలకేసి కొట్టి హత్య చేయడంతో పాటు యువకుని మృతదేహాన్ని పాతి పెట్టినట్లు తెలిపారు. వీరిద్దరూ విఆర్ఓ వద్ద నేరం అంగీకరించి శనివారం లొంగిపోయినట్టు చెప్పారు. కృష్ణప్రసాద్ సోదరితో మృతుడు సన్నిహితంగా ఉంటున్నాడనే కారణంతోనే కిరణ్‌కార్తీక్‌ను ఇద్దరు కలిసి హతమార్చినట్టు చెప్పారు. ఇరువురు ముద్దాయిలపై కేసులు నమోదు చేసి కాకినాడ కోర్టుకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అనుమానాస్పద స్థితిలో పంట కాలువలో వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని బయటకు తీసి స్టానికుడిగా గుర్తించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం ఉదయం కాశి వాని తూము సెంటర్ నుంచి తానేలంక వెళ్ళే ప్రధాన రహదారి చెంతనే ఉన్న పంట కాల్వలో పడి బొడ్డు సత్యనారాయణ(79)అనే వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. మృతుడు గత కొంత కాలంగా పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నాడని, మృతుడు నడిచి వస్తూ ప్రమాదవశాత్తూ కాల్వలో పడి మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జ్వాలాసాగర్ తెలిపారు.

గంజాయి కేసులో నలుగురి అరెస్ట్

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మురమళ్ల పంచాయతీ పరిధిలోని పుష్కర ఘాట్ వద్ద శనివారం నలుగురు యువకులను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 9 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇవి.. నలుగురు యువకులు గత నెల 5న ఒడిషా వెళ్లి గంజాయి కొనుగోలు చేసి మురమళ్ళ పుష్కరాల ఘాట్ వద్ద పంచుకొంటున్న సమయంలో పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ ఎంవివి.రవీంద్రబాబు, సిబ్బంది దాడి చేసి 9 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరిది మురమళ్ళ అని, ఒకరు కేశనకుర్రు, మరొకరు అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. వీరిలో ముగ్గురు పాత నేరస్తులని, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సిఐ ఎం.మోహన్‌కుమార్ తెలి పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైలు నుంచి జారిపడి గుర్తు తెలీని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలో రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలీని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే పోలీసులు శనివారం గుర్తించారు. మృతుని వయసు సుమారు 35 ఏళ్లు ఉండవచ్చునని తాడేపల్లిగూడెం రైల్వే ఎస్ఐ పి.అప్పారావు తెలిపారు. మృతదేహాన్ని కొవ్వూరు సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్

ప్రజాశక్తి - రాజానగరం

దివాన్ చెరువు బీజాపూరి టౌన్‌లో అక్రమంగా నిల్వ చేసిన 760 టన్నుల ఇసుక నిల్వలను అధికారులు సీజ్ చేశారు. సాంకేతిక సిబ్బంది మనీషా, శైలజ, జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఆంజనేయులు, హోమ్‌గార్డ్ గిరిబాబు పాల్గొన్నారు.



దాతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న మల్లాడి కృష్ణారావు

ఘనంగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు 62వ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక యానాం ఓల్డ్ ఏజ్ హోంలో మెగా రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. మల్లాడి అభిమాన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. మల్లాడి అభిమానులు పెద్దఎత్తున రక్తాన్ని దానం చేశారు. అనంతరం దాతలను సత్కరించి సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ సతీష్, పెండెం సూర్యప్రకాష్, తాళ్లరేవు జడ్‌పిటిసి దొమ్మేటి శామ్యూల్ సాగర్, ముదునూరి సహదేవరాజు, గూటం శివ గణేష్, కంచర్ల పెదబాబు పాల్గొన్నారు.

కలవరం



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి నదీ తీర ప్రాంతాల వాసులలో కలవరం మొదలైంది. గత కొన్ని రోజులుగా ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలతో పాటు జిల్లాలోనూ కురుస్తున్న వర్షాలు తోడయ్యాయి. దీంతో గోదావరికి క్రమ క్రమంగా వరదనీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తమై మిగులు జలాలను కడలికి విడుదల చేస్తున్నారు. గత ఏడాది జులై నెలలో ఉధృతంగా గోదావరికి వరద నీరు చేరటంతో గట్ల పటిష్టతపై అనేక సందేహాలు వ్యక్తం అయ్యాయి. ఈ సమస్యను పరిష్కరిస్తామంటూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీ నేతి బీర చందంగా మారిన విషయం విధితమే. తాజా ప్రభుత్వం కూడా ఏడాది కాలయాపన చేసినా ఏటిగట్ల పరిరక్షణకు తీసుకున్న చర్యలు లేకపోవటం చిత్తశుద్ధిని దర్పణం పడుతోంది. ప్రతి ఏటా వర్షాకాలంలో తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలలోని లంక గ్రామాల ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పటికైనా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది .

ఊపందుకున్న ఖరీఫ్ సాగు

జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సాగు పనులు ఊపందుకున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులలో ఆశలు చిగురించాయి. ఈ ఏడాది సకాలంలో సాగు ప్రారంభించిన విషయం విధితమే. గతేడాది తూర్పుగోదావరి జిల్లాలో ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహించడంతో ఇదే నెలలో పంట పొలాలు పూర్తిగా నీట మునిగి అన్నదాతు పూర్తిగా నష్టపోయారు. అయితే కాల్వలు పూడిక తీయకపోవటంతో వ్యవసాయ భూములలో నీరు నిలిచి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాల్వల ఆధునీకీకరణకు చర్యలు చేపడతామంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం క్లోజర్ పనులతో మమ అనిపించింది. ఆ పనులు సైతం సకాలంలో పూర్తికాకపోవటంతో రైతులకు వ్యయ ప్రయాసలు తప్పడం లేదు. ప్రభుత్వం సకాలంలో స్పందించి పంట నష్టం అందిస్తే కాస్తంత ఊరట లభిస్తుందని రైతులు కోరుతున్నారు. త్వరితగతిన కాల్వల పూడికతీతతో పాటు ఆధునీకీకరణ వైపు అడుగులు వేయాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ షాక్

విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం స్మార్ట్‌గా షాక్ ఇచ్చింది. పారిశ్రామలకు, వాణిజ్య సంస్థలకు స్మార్ట్ మీటర్లు బిగించిన విషయం విధితమే. అగస్టు నెల నుంచి తొలి దశ నూతన విధానం అమల్లోకి రానుంది. ఎవరైతే 2 నెలలు బిల్లు చెల్లించలేదో వారి సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిచి పోనుంది. ఈ మేరకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఇప్ప టికే మీటరు రీడర్లు, లైన్‌మెన్లు వినియోగదారులను హెచ్చ రిస్తున్నారు. విద్యుత్ బిల్లులు పెంచబోమని అవసరమైతే తగ్గిస్తామంటూ హామీలిచ్చిన టిడిపి అధినేత తీరుపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికే సిపిఎం, సిపిఐ ఇతర వామపక్షాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా చేపడు తున్న ఆందోళనలు మిన్నంటుతున్నాయి. ప్రజా ఆందోళనల నేపథ్యంలో ప్రతిపక్ష వైసిపి కూడా ఆందోళన బాటపట్టింది. విద్యుత్ ఛార్జీలపై గత నెలలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను నిర్వహించింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రైతుల ఎదురుచూపులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.300 కోట్లు ధాన్యం బకాయిలు నిలిచిపోయాయి. దీంతో రైతన్నలు ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రమైన కాకినాడలో ఇటీవల జరిగిన జెడ్‌పి సమావేశంలోనూ ప్రతిపక్ష నేతలు పాలనా యంత్రాంగాన్ని బకాయిలపై నిలదీసినా సరైన సమాధానం లభించలేదు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో జమ చేస్తామంటూ ప్రకటనలు గుప్పించిన కూటమి ప్రభుత్వం ఆచరణలో పూర్తి భిన్నంగా వ్యవహరించిందనే అభిప్రాయం రైతులలో వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా బకాయిల చెల్లింపులపై ఉన్నతాధికారులు చొరవ చూపాలని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సిఐ పి.విజయశంకర్ అన్నారు. శనివారం స్థానిక మహారాణి కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు నైతిక ప్రవర్తన, క్రమశిక్షణ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపల్ జ్యోతిర్మయి మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యసనాలకు దూరంగా ఉండటంతో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 548 మందికి ఉపాధి

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సహకారంతో వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించారు. జాబ్ మేళాలో 33 కంపెనీల్లో 548 మంది ఉద్యోగాలు పొందారు. వారికి ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఎంఎల్ఎను ప్రిన్సిపల్ చెన్నారావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్, వికాస పీడీ లచ్చారావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు, కిర్లంపూడి ఎంపిపి తోట రవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడపా భరత్‌కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ కథా చిత్రాలు అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రస్తుత సమాజంలో యువతను సన్మార్గంలో నడిపించేందుకు విలువలతో కూడిన కుటుంబ కథా చిత్రాలు అవసరమని ప్రముఖ రచయిత, దర్శకులు భీమవరపు ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం ఆయన కో డైరెక్టర్ మేడపాటి శ్రీనివాసరావుతో కలిసి తిరుపతిలోని శృంగార వల్లభ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శృంగార వల్లభ స్వామి ఆలయ చరిత్రతో కూడిన సాంప్రదాయ కుటుంబ కథా చిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామన్నారు. యానాం తదితర ప్రాంతాలలో నూతన నటీనటులతో "రఘు సంకల్పం"చిత్ర నిర్మాణానికి షూటింగ్ లోకేషన్ పరిశీలనకు ఈ ప్రాంతానికి వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సినీనటులు శర్మ, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జిల్లా కార్యదర్శిగా కాలా వెంకటరమణ

ప్రజాశక్తి - తాళ్లరేవు



వైసిపి జిల్లా కార్యదర్శిగా తాళ్ళరేవు మండలం పటవల గ్రామానికి చెందిన కాలా వెంకటరమణ నియమించబడ్డారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు శనివారం ఆయన మీడియాకు తెలిపారు. ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి ఇద్దరు కార్యదర్శులను నియమించగా అందులో తాళ్ళరేవు మండలానికి చెందిన కాలా వెంకటరమణ, గాడి మొగ పంచాయతీ చిన్న వలసల గ్రామానికి చెందిన అంకాడి అంజిబాబుకు ఈ అవకాశం దక్కింది. తనపై నమ్మకంతో పార్టీ అధినాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పదవిని పార్టీ పటిష్టం చేసేందుకు వినియోగిస్తానని అన్నారు. వీరికి వైసిపి శ్రేణులు అభినందనలు తెలిపాయి.

పాస్‌పోర్టు పడిపోయినది

ఆకుల శ్రీను, తండ్రి : సత్యనారాయణ, డోర్ నెం.2-207, పందలపర్రు గ్రామం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, అను నేను ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా **పాస్‌పోర్ట్ నెం.H7717521 ది.01-07-2025న** పందలపర్రు గ్రామం మా ఇంటి వద్ద నుండి నిడదవోలు బస్టాండు వద్ద గల జిరాక్స్ సెంటరుకు వెళ్ళు మార్గములో పడిపోయినది. దొరికిన వారు **సెల్ : 95533 98782 కు** తెలియజేయగలరు.

శృంగార వల్లభునికి రూ.3.84 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభస్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.3.84 లక్షల ఆదాయం సమకూరిందనిఆలయ కార్యనిర్వహణ అధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్లు ద్వారా రూ.1,65,640, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,89,962, కేశఖండన ద్వారా రూ.5,040, తులాభారం ద్వారా రూ.350, లడ్డు ప్రసాదం ద్వారా రూ.23,970 వెరసి రూ.3,84,962 ఆదాయం సమకూరిందని తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. వల్లభ స్వామి ఆలయంలో అన్నదానం నిమిత్తం రాజానగరం మండలం ముక్కినాడ గ్రామానికి చెందిన అన్నదాసు సాయిరాం, స్వాతిమణి దంపతులు రూ.1.08 లక్షలను విరాళంగా అందజేశారు.

రైఫిల్ షూటింగ్‌లో వేళంగి విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - కరప



వేళంగి జడ్‌పి హైస్కూల్ ఎన్‌సిసి విద్యార్థి డి.హరీష్ టిఎస్‌సి ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ ఫైరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్‌కు ఎంపిక అయినట్లు పాఠశాల హెచ్ఎం ఆర్.త్రిమూర్తులు తెలిపారు. గత నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఏలూరులోని సిఆర్ఆర్ పబ్లిక్ స్కూల్‌లో టిఎస్‌సి, ఐజిసి, లాంచింగ్ క్యాంప్‌లో హరీష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచడంతో రాష్ట్రస్థాయిలో జరుగు ఫైరింగ్ పోటీలకు అర్హత సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హరీష్‌ను హెచ్ఎంతోపాటు, ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ ఎస్.వెంకటలక్ష్మి, సర్పంచ్ సవిలే నీలిమ, తదితరులు అభినందించారు.

దస్తావేజులు పోయినవి

నిడదవోలు మండలం, శెట్టిపేట గ్రామం, డో.నెం. 4-88, కాపురస్తులు, **పెనుమాక లక్ష్మి భర్త: (లేటు) సత్యనారాయణ** అను నాయొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం.1662/2007** గల డాక్యుమెంట్స్‌ను ది.01.07.2025వ తేదీన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం శెట్టిపేట గ్రామం నుండి నిడదవోలు వచ్చుచుండగా దారి మార్గంలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

పెనుమాక లక్ష్మి భర్త:(లేటు) సత్యనారాయణ
ఫోన్: 9989880887

IN THE DEBTS RECOVERY APPELLATE TRIBUNAL AT KOLKATA

9, Old Post Office Street, 7th Floor, Kolkata- 700001

I.A NO. OF 2025
REGULAR APPEAL NO. 59 OF 2025
APPEAL DY NO. 1103 OF 2024
(Arising out of O.A. No. 107 of 2008 in DRT - Visakhapatnam)

In the matter of
Penke Krishna Chandra Rao and Ors ...*Applicants*
AND
Bank of India,Madhuranagar Branch and Ors. ...*Respondents*

To,
1. Sri Marisetty Venkata Satya Chandra Sekhara Raju, Age Major, D.No.. 70-7-63/C, Near RTO Office, Durga Vidyutnagar, Kakinada, East Godavari District *(Respondent no. 2)*
2. Smt. Marisetty Durga, D-No. 70-7-63/C, Near RRO Office, Durga Vidyuthnagar, Kakinada, East Godavari District *(Respondent no. 3)*
3. Smt. K. Balanagamma, 2-24-23, Yellavari Veedhi, Rajahmundry *(Respondent no 5)*
4. Sri Tiragati Krishna, D. No. 73-8-12/4, Naravanapuram, Rajahmundry *(Respondent no. 7)*
5. Smt. Tiragati Tara, D. No. 72-8-8-12/4, Naravanapuram, Rajahmundry *(Respondent no. 8)*

SUMMONS

1) WHEREAS the Appellant has filed an Memorandum of Appeal under Section 20 of the The Recovery of Debts Due To Banks and Financial Institution Act, 1993 against the order passed by the Ld. Presiding OfficerDRT, Vishakhapatnam dated 29-07-2024 and other reliefs. You are hereby summoned to appear and file written statementbefore this Tribunal at 10:30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 14-07-2025 to answer the claim.

2) A copy of appeal is enclosed herewith. The copies of the annexure are also enclosed. You are directed to collect the annexure on appearance before the tribunal

3) If you intend to file any document, you may file the same with a list along with the written statement.

4) You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.

5) Take note that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Give under my hand and seal of this tribunal on 2 day of July, 2025

Registrar
DEBTS RECOVERY APPELLATE TRIBUNAL
KOLKATA

లోక్ అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం, పిఠాపురం

స్థానికంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 429 కేసులు పరిష్కారం అయ్యాయని 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి తెలిపారు. మొదటి బెంచ్‌కు 7వ అదనపు జిల్లా జడ్జి జి చంద్రమౌళీశ్వరి అధ్యక్షతన జరిగింది. 2వ బెంచ్‌కు అధ్యక్షులుగా సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె.దీపదైవకృప, 3వ బెంచ్‌కు అధ్యక్షులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవీరత్నకుమారి అధ్యక్షులుగా వ్యవహరించారు. పిఠాపురం కోర్ట్ కాంప్లెక్స్‌లో లోక్ అదాలత్‌లో భాగంగా 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.విజయరామేశ్వరి మూడు బెంచ్‌లను నిర్వహించారు. లోక్ అదాలత్‌కు మొత్తం 340 కేసులు రాగా 175 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగా రాజారావు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి చంద్రమౌళీశ్వరి

NOTICE

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:KAKINADA

I.A.No. 1617 of 2024
In O.S.No.1019 of 2024

Between :
1) Vuppala Venkata Nageshwara Rao
2) Vuppala Tayaru Mallika
..Petitioners/Plaintiffs
and
1) Sigala Venkata Ramana
2) Smt. Derla Swarna Gowri
3) Sigala Venkata Giri
4) Sigala Venkata Chalam
5) Smt. Vinakoti Venkata Lakshmi Ramani ...Respondents/ Defendants

To,
Sigala Venkata Chalam, S/o. (Late) Sigala Lakshmi Narayana, Hindu, aged about 56 years, R/o. Door No. 3-9-53, Sigalavari Street, Recharla Peta, Kakinada, Kakinada Junior Civil Judge Court Jurisdiction (Respondent No.4).

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **05-08-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:24-06-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

పేరు మార్పు

నా పేరు **కోనాల ఆదిలక్ష్మి,** W/o. కోనాల రామారెడ్డి అనే నన్ను గతంలో **కోనాల లక్ష్మి** అని పిలిచేవారు. డోర్ నెంబర్: 1-108/1, మెయిన్‌రోడ్, పంచాయతి బోర్డు వీధి, రామవరం, తూర్పుగోదావరి జిల్లా - 533264. ఇప్పుడు నా పేరును **కోనాల లక్ష్మి** నుండి **కోనాల ఆదిలక్ష్మి**గా మార్చుకున్నాను. కాబట్టి నేను అన్ని ప్రయోజనాల కోసం **కోనాల ఆదిలక్ష్మి** అని పిలవబడతాను.

CHANGE OF NAME

I, KUDUPUDI DURGA NAGA RAJU S/o .Satyanarayana previously called KUDIPUDI DURGA NAGARAJU (OLD NAME) Resident of Door Number 8-85 DS Palem, Patha Gannavaram, P Gannavaram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District, AndraPradesh, Pin code 533240 now changed my name from **KUDIPUDI DURGA NAGARAJU** (OLD NAME)) to **KUDUPUDI DURGA NAGARAJU** (NEW NAME). Hence forth I will be called **KUDUPUDI DURGA NAGARAJU** (NEW NAME) for all purposes.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A No. 1122/2023,
CMASR. 5180/2023

Between:
తాడి మచ్చారెడ్డి ...పిటీషనరు
మరియు
సత్తి వెంకట రెడ్డి మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్

To,
R_3 : కనుమూరు సంగీతరెడ్డి,
భర్త: మధుసూదన రెడ్డి, డో.నెం. 41-164, తూరంగి గ్రామం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

ప్రకటన :-

పైన తెలిపిన కోర్టులో మీ హాజరు నిమిత్తం చివరి సారిగా **ది.23-07-2025 తేదీనాటికి వాయిదా ఉన్నది.** సదరు వాయిదా రోజున **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గాని మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైన ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియజేయవలెను. లేని యెడల నదరు తీర్పు మీ వరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

రాచకొండ వెంకట సుబ్రహ్మణ్యం
పిటీషనరు తరపున న్యాయవాది
కాకినాడ. సెల్: 9848229704

SUMMONS

(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:KAKINADA

O.S.No.1019 of 2024

Between :
1) Vuppala Venkata Nageshwara Rao
2) Vuppala Tayaru Mallika
..Plaintiffs
and
1) Sigala Venkata Ramana
2) Smt. Derla Swarna Gowri
3) Sigala Venkata Giri
4) Sigala Venkata Chalam
5) Smt. Vinakoti Venkata Lakshmi Ramani ...Defendants

To,
Sigala Venkata Chalam, S/o. (Late) Sigala Lakshmi Narayana, Hindu, aged about 56 years, R/o. Door No. 3-9-53, Sigalavari Street, Recharla Peta, Kakinada, Kakinada Junior Civil Judge Court Jurisdiction (Defendant No.4).

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **05-08-2025** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of suit summons published as per the orders of the Hon'ble Court dated:24-06-2025

BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street,
KAKINADA. Cell: 9848945055

IN THE HONOURABLE COURT OF THE XIIIth ADDITIONAL DISTRICT JUDGE CUM MAC TRIBUNAL AT GAJUWAKA

I.A No.263/2019 in M.O.P.No.989/2014

Between:
A.Ramana Reddy @ Ramana ... Petitioner
And:
P.Siva and others ... Respondents

NOTICE TO RESPONDENTS NOS. 7 TO 9 BY WAY OF SUBSTITUTE SERVICE THROUGH PAPER PUBLICATION

To, RESPONDENTS NOS. 7 TO 9:-
7. Sri.Karuturi Veera Venkata Satyanarayana, Aged 63 Years, D.No.56-14-4/2, Swamiye Saranam Nilayam, Vidya Nagar, Rajahmundry 533105, E.G.District (Who is the Husband of the Deceased Smt.K.Nirmala)
8. Sri. Karuturi Chowdary, Aged 40 Years, Rest do- (Who is the 1st Son of the Deceased Smt.K.Nirmala)
9. Sri.Karuturi Surendra, Aged 36 Years, -Rest do- (Who is the 2nd Son of the Deceased Smt.K.Nirmala)

It is Ordered by the above said Hon'ble Court of the XIIIth Additional District Judge cum MAC Tribunal at Gajuwaka in the above I.A No.263/2019 IN M.O.P. No.989/2014 to cause Substituted Service of Notice by way of Paper Publication in this newspaper, as court Notices to all of you by Registered Post with ACK Due was returned.

Hence, please take notice that you are all hereby sought to Appear before the above said Hon'ble Court of the XIIIth Additional District Judge cum MAC Tribunal at Gajuwaka on **11-08-2025 (Monday) at 10:30 A.M** and express your pleas against the same. If you all fail to Appear on **11-08-2025 (Monday) at 10:30 A.M** either in person or through your duly instructed Advocate in the above matter, it will be decided in your absence by the Hon'ble Court of the XIIIth Additional District Judge cum MAC Tribunal at Gajuwaka.

Hence, this Notice by way of substituted Service in this Prajasakthi-Rajamahendravaram- E.G. District Edition.


Sri. **A.VENU GOPAL RAO**
Advocate for Petitioner/Respondent No.6 in MOP No.989/2014
Gajuwaka Dt:05-07-2025

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, సుభాష్ స్ట్రీట్‌కి సంబంధించిన బొండా మంజుషా, D/o. సత్యనారాయణరావు గారికి సంబంధించిన పాస్‌పోర్టు జగ్గంపేట మా ఇంటి దగ్గర నుండి ది. 15-6-2025న బస్ స్టేషన్ దగ్గరకి జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ **Z3749460** పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియజేయగలరు.

నా అడ్రసు:
బొండా మంజుషా
తండ్రి: సత్యనారాయణరావు
సుభాష్ స్ట్రీట్, జగ్గంపేట మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9676623158

ప్రకటన



కీ॥శే॥ పెసింగి సుబ్బాయమ్మ (లేటు)

కీ.శే. పెసింగి సుబ్బాయమ్మ (లేటు), డా. బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, చింతపల్లి లంక, అన్నంపల్లి పంచాయతీ, డోర్ నెం.4-167, కాపురస్తురాలు పెసింగి సుబ్బాయమ్మ (లేటు), భర్త: వీర్రాజు (లేటు)ల కుమారుడు పెసింగి రంగనాయకులు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తల్లి పెసింగి సుబ్బాయమ్మ (లేటు) అన్నంపల్లి పంచాయతీ పరిధిలోని మా ఇంటి వద్ద ది.24-02-2001 సం.లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు.ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: పెసింగి రంగనాయకులు
తండ్రి వీర్రాజు (లేటు) డోర్.నెం. 4-167,
అన్నంపల్లి పంచాయతీ, చింతపల్లి లంక,
ముమ్మిడివరం మండలం, డా.బి.ఆర్ అంబేడ్కర్
కోనసీమ జిల్లా. సెల్ నెం. 95025 12888

జనరల్ నోటీసు

మహారాజశ్రీ పెద్దాపురం 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో

G.W.O.P. No.46 / 2025

Between:
జెట్టి సౌజన్య ...పిటీషనర్
(In the matter of minor Yuva Srethan, Child of (Late) Jetti Satish Kumar and Jetti Sowjanya of Annavaram, Sankhavaram Mandal, Kakinada District)
మరియు
Nil ...రెస్పాండెంట్

పై నెంబరులో తెలిపిన పిటిషనర్ కుమారుడు అయిన జెట్టి యువ శ్రీతన్ మైనరు అయినందున పిటిషనర్‌కి ఈ క్రింది తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని ఆమె కుమారుడు చదువులు, తదితర ఖర్చుల నిమిత్తము అమ్ముటకు లేదా లోన్ తీసుకొనుటకు పర్మిషను ఇప్పించవలసిందిగా పై పిటిషనర్ ఈ ఒరిజినల్ పిటిషన్‌ను పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు విషయముపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ది.**16-07-2025** సం॥రం తేదీన ఉదయం గం॥ **10.30** నిముషములకు పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరు అయ్యి వారి యొక్క ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారి ఆర్డరుతో తెలియజేయడమైనది.

1st Schedule: Kakinada District,Tondangi Mandal, Tuni Sub Registrar, Gopalapatnam Gram Panchayati, Gopalapatnam Village, S No. 31/1, D.No.2-64 dilapidated rcc dabha house with Asst. No. 363, vacant site to an extent of 483.33 Sq. yards or 404.11 Sq. yards bounded by:

East: Ft 37.6 or 11.43 mtrs House of Tunuguntla Mahesh, **South:** FT 106 or 32.30 mtrs Building of Pothula Rajarao, **West:** Ft 37.6 or 11.43 mtrs Annavaram Railway Station Road, **North:** FT 126 or 38.40 mtrs Site of Panchadi Padmavathi

2nd Schedule: Kakinada District, Tondangi Mandal, Tuni Sub Registrar, Gopalapatnam Gram Panchayati, Gopalapatnam Village, S No. 33/1, D.No.2-66 Asst. No. 365, vacant site to an extent of ac. 0-13 cents or 629.2 Sq. yards or 526.07 Sq. mtrs within the following boundaries :

East: Ft 42.6 or 12.80 mtrs House of Yadla Suryanarayana and others, **South:** Ft 128 or 39.00 mtrs House of Miriyala Kameswara Rao, G Buchiraju and others, **West:** Ft 46.09 or 14.24 mtrs Joint property purchased from Bejawada Satya Sudharkar, **North:** Ft 128.06 or 39.06 mtrs Path way to go to schedule property and 1st vendor of this document purchased property from one Panchadi Padmavathi.

3rd Schedule: Kakinada District, Thondangi Mandal, Tuni Sub Registrar office, AKothapali Village Panchayati, A-Kothapalli Village, Zeroyati Dry S No. 1-2, to an extent of Ac. 1-62 cents or 0.656 hectors land within the following boundaries:

East: A.Annavaram to A.Kothapalli Road, **South:** Land of Kanta Rambabu, **West:** Land of Ravi Kameswara Rao and others, **North:** Land of Kanta Panakalarao. **(By Court Order)**

L V. SURESH, Advocate,
Kakinada, Cell: 9030180108

పేరు మార్పు ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, **మండెల్లి వెంకటేశు, తండ్రి : వెంకయ్య,** డి.నెం.4-36, కలవలపల్లి గ్రామం, చాగల్లు మండలం, తూర్పు గోదావరి జిల్లా అను నేను, నా భార్య **శ్రీమతి మండెల్లి నల్లబుజ్జి** ఇరువురము, కలవలపల్లి వాస్తవ్యులు **ఆకుమర్తి** అలియాస్ **బవిశెట్టి నిర్మల గారి** నుండి వారి కుమారుడు **ఆకుమర్తి జెస్సి జోయ్ నిస్సిల్ (ఆధార్ నెం.2567 3163 6165)** ని **తేది.07-07-2023**న కొవ్వూరు **యస్ఆర్ఓ BK IV 43/2023/తేది.07-07-2023** ప్రకారం దత్తత తీసుకునియున్నాము. ప్రస్తుతం నా కుమారుని పేరు **ఆకుమర్తి జెస్సి జోయ్ నిస్సిల్ (పాత పేరు)** బదులుగా **మండెల్లి జోయ్ నిస్సిల్ (క్రొత్త పేరు)**గా పేరు మార్పి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయవలసినదిగా సంబంధిత అధికారులను కోరుచున్నాము. ఈ విషయముపై ఎవరికైననూ అభ్యంతరములు ఉన్నయెడల 5 రోజులలోగా దిగువ చిరునామాకు తెలియపర్చగలరు.

మండెల్లి వెంకటేశు, తండ్రి : వెంకయ్య,
డి.నెం.4-36, కలవలపల్లి గ్రామం,
చాగల్లు మండలం, తూ.గో. జిల్లా , ఆం.ప్ర.,
ఫోన్ నెం. : 77022 75700

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు సీనియరు సివిలు జడ్జి వారి కోర్టులో

I.P. 22/2023

Between:
ప్రత్తి కిరణ్‌కుమార్ -పిటీషనరు
AND
డి.ఎస్.ఎన్.మూర్తి, వగైరాలు -రెస్పాండెంట్లు

R-4: Bhutham Ashok, C/o. Mahaveer Cloth, D.No. 4-37, Nozam Nagar, Kandukuru, Nalgonda District.
R-5: Srinivasa Rao, C/o. Vilan Show Room, Near Spencers, Sarpavaram Junction, Kakinada.
R-6: Srikrishna Bhamidipati, S/o. Subrahmanyam, D.No. B-71, GF-3, Beach Road, Opp,. Dummulapeta, Kakinada.
R-9: Pendyala Ramana, D.No. 70-2-36, Kakinada.

పై నెంబరు పిటీషనును పిటీషనరు దాఖలు చేసి తనను Insolvent గా ప్రకటించమని కోరుతున్నారు. సదరు పిటీషనులో మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను అందుకొనక త్రిప్పివేయుట మూలముగా యిందుమూలముగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా, పై నెంబరు పిటీషను **దివి. 24-7-2025వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు తేదీనాడు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా హాజరు అయి అభ్యంతరములు యున్న తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటీషనును మీ పరోక్షములో నిర్ణయించబడునని గ్రహించగలరు.

K.V.V.CHALAPATHI
Kakinada 04-7-2025
Advocate, Kakinada
Cell: 9848260426

వేలం ప్రకటన

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ

E.P.No.360/2024 in O.S.No.439/2021

Between:
కొల్లి లక్ష్మణ రావు ...DHr
మరియు
1) పాలిక నూకరాజు
2) పాలిక మంగ ..JDrs

పై నెంబరు అమలు గ్రంథములో JDrs వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలపు యిస్సీహార్లు షరతులకు లోబడి ది.**22-07-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, Kakinada Rural Mandal, previously Kakinada Registry, presently Sarpvaram Sub-Registry, Ramanayyapeta Grampanchayat, Rayudupalem, Kothuru Village, The Godavari Employees Co-operative BuildignSociety, S.No.12, L.P. No.168/82, Plot No.18-A, an extent of 67 sq.yds. of site with D.No.1-218/1, ACC Shed within the following boundaries:

East: 21 ft - Plot No.19, **West:** 9 ft - Raja Veedhi, **North:** 41 ft - Site belongs to Ch.Padmaja, **South:** 37 ft - Plot No.18. Within the above boundaries an extent of 67 sq.yds. of site with D.NO.1-218/1, ACC Shed with all easementary rights etc.

DHr Value: Rs.12,00,000/-
Amin Value: Rs.15,00,000/-, JDr Value: Not given

బి.రామలింగ శర్మ
న్యాయవాది, సర్పవరం జంక్షన్ వద్ద, కాకినాడ
సెల్: 9948269699

In the Court of Hon'ble IV Addl. Junior Civil Judge, Kakinada

I.A. No. 213/2025
I.A. No. 214/2025
I.A. No. 215/2025 in
O.S. No. 636/2024

Between:
State Bank of India, Treasury Branch, Kakinada represented byits Chief Manager, Gandhi Nagar, Kakinada
...Petitioner/ Plaintiff
AND
Surampudi Raju and Others
...Respondents/ Defendants

R-3: Kakarapalli Mohanarao, S/o. (Late) Veera Raghavulu, aged 40 years, Business,Door No. 2-98, Srinivasanagar, Indrapalem, Kakinada, Kakinada District.

(3rd Respondent is proposed defendant to add the legal representatives of deceased 2nd defendant)

పై నెంబరు పిటిషన్స్‌లలో 2వ రెస్పాండెంటు కాకరపల్లి వీర రాఘవులు గారు చనిపోయినందున వారి వారసులు అయిన కాకరపల్లి మోహనరావు గార్ని 3వ రెస్పాండెంటుగా చేర్చుట కొరకు I.A. No. 213/2025, I.A. No. 214/2025 మరియు I.A. No. 215/2025 లలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక Evade చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 31-7-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటిషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9866211196